**146వ అధ్యాయం**

## ١٤٦ - بَابُ اسْتِحْبَابِ سُؤَالِ أَهْلِ الْمَرِيضِ عَنْ حَالِهِ

## రోగి బాపతువారిని రోగి యోగక్షేమాలు అడుగుతూ ఉండటం అభిలషణీయం

٩١٠ - عن ابن عباسٍ رضي الله عنهما، أَنَّ عليَّ بنَ أبي طالب رضيَ الله عنهُ خرجَ مِنْ عِنْدِ رسولِ اللهِ ﷺ في وَجَعِهِ الَّذي تُوُفِّيَ فِيهِ، فقالَ النَّاسُ: يَا أَبَا الحَسَنِ! كَيفَ أَصْبَحَ رسولُ اللهِ ﷺ؟ قال: أَصْبَحَ بِحَمْدِ اللهِ بَارِئاً. رواه البخاري.

910. హ॥జ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) తమ నిర్యాణానికి కారణమైన వ్యాధికి గురైఉన్నప్పుడు హ॥జ్రత్ అలీ (రజి) ఆయన దగ్గరి నుండి బయటికి వచ్చారు. ఆయన బయటకు రాగానే ప్రజలు (ఆయన్ని చుట్టుముట్టి), "అబుల్ హసన్! దైవ ప్రవక్త (సల్లం) ఉదయం మేల్కొన్నప్పుడు ఎలా ఉన్నారు?" అని అడగటం ప్రారంభించారు. దానికి సమాధానమిస్తూ అలీ (రజి), "దైవకృప వల్ల ఆయన బాగానే ఉన్నారు" అని అన్నారు.

*(బుఖారీ)*

*(సహీహ్ బుఖారీలోని ఇస్తీజాన్ ప్రకరణం)*

### ముఖ్యాంశాలు

వ్యాధిగ్రస్తులను పరామర్శించటం పుణ్యప్రదమైన కార్యమే కాని వ్యాధి తీవ్రరూపం దాల్చి వ్యాధిగ్రస్తుడు నున్నితమైన పరిస్థితిలో ఉన్నప్పుడు ఒకేసారి ఎక్కువమంది పరామర్శించటానికి వెళితే రోగికి ఇబ్బంది కలగవచ్చు. అలాంటప్పుడు ఇద్దరు, ముగ్గురు చొప్పున వెళ్ళి రోగిని పరామర్శించి రావాలి. రోగి ఆరోగ్య పరిస్థితిని గురించి అతని ఇంటివారిని అడిగి తెలుసుకుంటూ ఉంటే మరీ మంచిది. రోగుల్ని పరామర్శించటానికి వెళ్ళేవారు ఈ విషయంలో వైద్యులతో సహకరించాలి.